SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

RNI APTEL / 2018/76380

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 11 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | బుదవారం 01-04-2026

## పోర్టుకు పోదాం రండి' కార్యక్రమం ఓ డ్రామా



- పోర్టుకు వెళ్లకుండా టెంటులో మీటింగా?
- నిర్వాసితుల త్యాగాలు గుర్తులేవా?
- వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు నాయకత్వంలో చేపట్టిన 'మూలపేట పోర్టుకు పోదాం రండి' కార్యక్రమం అంతా ఒక రాజకీయ డ్రామా అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు నాయకత్వంలో చేపట్టిన 'మూలపేట పోర్టుకు పోదాం రండి' కార్యక్రమం అంతా ఒక రాజకీయ డ్రామా అని ఎమ్మెల్సీ మిగతా 2లో

### గతేడాది పంపిణీ చేసిన
## ఇళ్లు కూడా జగన్ పూర్తి చేసినవే

పంపిణీ చేసిన ఇళ్లన్నీ జగన్ కట్టించినవే
2.5 లక్షల ఇళ్ల పంపిణీ పేరుతో చంద్రబాబు క్రెడిట్ చోరీ
టిడ్కో ఇళ్లకు రంగులేసి తానే కట్టించినట్టు బిల్డప్
వైయస్సార్సీపీ హయాంలో పూర్తయిన ఇళ్లకు స్టేజ్ అప్‌డేట్
లబ్ధిదారుల చేతుల్లో ఉన్న ఇళ్ల పట్టాలే సాక్ష్యం
రెండేళ్లలో గజం స్థలం ఇచ్చిన పాపాన పోలేదు
అయినా తానే పూర్తి చేసినట్టు చంద్రబాబు బిల్డప్




గడిచిన రెండేళ్ల పాలనలో పేదలకు గజం స్థలం ఇవ్వకపోయినా 2.5 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు పంపిణీ చేస్తున్నట్టు చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పాడని, వైయస్సార్సీపీ హయాంలో వైయస్ జగన్ పూర్తిచేసిన ఇళ్లకు స్టేజ్ అప్‌డేట్ చేసి తానే పూర్తి చేసినట్టు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నాడని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు మండిపడ్డారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల 2.5 లక్షల ఇళ్లు, గతేడాది మిగతా 2లో

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 1 నెల్లూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు.
- ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.
- ఒకే రోజు రెండు విభిన్నమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఒకవైపు సంక్షేమానికి, మరోవైపు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.
- 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉండే ఐదు గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపాలన్న లక్ష్యంతో పటిష్టమైన కార్యాచరణను సిద్ధం చేస్తోంది.
- ఈ పర్యటనలో భాగంగా మొదట నెల్లూరు జిల్లా వింజమూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో ముచ్చటిస్తారు.
- అనంతరం కడప జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టకు చేరుకుని, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు.


### అమరావతిని క్వాంటం టెక్నాలజీకి
## చిరునామాగా మార్చాలి

నెల్లూరు, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

క్వాంటం హబ్‌గా ఏపీ

'అమరావతి క్వాంటం వ్యాలీ- క్వాంటం హార్డ్‌వేర్ ఉత్పత్తి ఎకోసిస్టమ్'

'మేడ్ ఇన్ అమరావతి'




ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 1 నెల్లూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఒకే రోజు రెండు విభిన్నమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఒకవైపు సంక్షేమానికి, మరోవైపు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదట నెల్లూరు జిల్లా వింజమూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. అనంతరం కడప జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టకు చేరుకుని, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా మిగతా 2లో

## ఓటరు లిస్టుపై అప్రమత్తంగా ఉండాలి




- వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయడంతో పాటు నియోజకవర్గ సమన్వయకర్తలు కూడా బలోపేతం అయ్యేలా ముందుకు వెళ్లాలని పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసి హింసించారని చెప్పారు.

గుంటూరు: వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయడంతో పాటు నియోజకవర్గ సమన్వయకర్తలు కూడా మిగతా 2లో

### నేటి ( ఏప్రిల్ 1) నుంచి
## ఉచిత విద్యుత్ అమలు

నేతన్నల కుటుంబాల్లో వెలుగులు

- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు
- మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్
- ఏడాదికి రూ.150 కోట్ల వ్యయం
- ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు,
- మర మగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా
- రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లు, మినీ కస్టర్ల ఏర్పాటు
- ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్



అమరావతి : రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరో పరిశ్రమ అభివృద్ధికి మిగతా 2లో

### సీమకు నీళ్లు ఇవ్వడం
## చంద్రబాబుకు ఇష్టం ఉండదు'

- భవిష్యత్‌లో రాయలసీమకు సాగునీరు,తాగునీరు తీవ్ర ఇబ్బందులు రాబోతున్నాయని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు.
- కర్ణాటక రాష్ట్రం లో 1996 ఆలమట్టి రిజర్వాయర్‌గా ప్రారంభమై 200 టీఎంసీ వరద నీరు నిల్వ స్థాయికి చేరింది.
- అప్పర్ భద్ర, తుంగ భద్ర నీళ్ళు 30 టీఎంసీ నిల్వ చేస్తున్నారు.




భవిష్యత్‌లో రాయలసీమకు సాగునీరు,తాగునీరు తీవ్ర ఇబ్బందులు రాబోతున్నాయని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టు లోకి నీళ్లు రావడమే మిగతా 2లో

## "ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని సగానికి పైగా నిర్వీర్యం చేశాం"



ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలలో సగానికి పైగా ఇప్పటికే సాధించామని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు.

ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలలో సగానికి పైగా ఇప్పటికే సాధించామని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు.అమెరికా బ్రాడ్‌కాస్టర్ న్యూస్‌మాక్స్‌కు మిగతా 2లో

## పాకిస్థాన్ చర్చలతో మాకు సంబంధం లేదు.. ఇరాన్



పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా-ఇరాన్ మధ్య సయోధ్య కుదిర్చే యత్నం చేస్తున్నామని పాకిస్థాన్ ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే.

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా-ఇరాన్ మధ్య సయోధ్య కుదిర్చే యత్నం చేస్తున్నామని పాకిస్థాన్ ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ దీనిపై స్పందించింది. మిగతా 2లో

## కూటమి పనులకు వైసీపీ క్రెడిట్ దొంగతనం



- కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీసు స్టేషన్ లో పేలుడు ఘటనపై స్పందించిన హోం మంత్రి అనిత.
- కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి.
- పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశం

కృష్ణా జిల్లాలోని చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై రాష్ట్ర హోం మంత్రి మిగతా 2లో

- దర్యాప్తు సంస్థలను మోడీ గుప్పిట్లో పెట్టుకున్నట్లే.. సుప్రీం కోర్టును కూడా పెట్టుకున్నాడా?
- ఆర్డర్ 1950 పేరాగ్రాఫ్ 3 రద్దు చేసేలా కాంగ్రెస్ దళిత క్రిస్టియన్ల పక్షాన నిలబడుతుంది – వైఎస్ షర్మిలా రెడ్డి
- రాష్ట్రంలో 80 లక్షల మంది దళిత క్రిస్టియన్లు ఉంటే , వారికి అన్యాయం జరిగితే చంద్రబాబు , జగన్ మౌనం వహించడం అన్యాయం
- దళిత క్రిస్టియన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయం కన్నా .. కోర్టుకి ఉత్సాహం కనిపించింది న్యాయం చేయాలి అనే తపన కన్నా .. పేరా 3 ని అప్లై చేయాలని ఉత్సాహం కనిపించింది
- చాలా తొందరపడి ఇచ్చిన తీర్పు కేవలం ఇద్దరు న్యాయమూర్తులతో ౫జ లకు అన్యాయం చేసేలా తీర్పు ఇచ్చారు
- సుప్రీం కోర్టు అంటే రాజ్యాంగానికి గార్డియన్ గా ఉండాలి కానీ ఈ తీర్పు తర్వాత అలా అనిపించలేదు

### దళిత క్రిస్టియన్లపై సుప్రీం తీర్పు బాధాకరం.
## ఇది బీజేపీ కుట్రలో భాగమే

ఈ తీర్పు ఇందుకు నిదర్శనం కాదా?

ఈ తీర్పు చూస్తే కోర్టుకి భాద్యత లేదు అనిపించింది.

రాజ్యాంగ స్ఫూర్తికి ఇలాంటి తీర్పులు దెబ్బతీస్తాయి

కులం అనేది సామాజిక వ్యాధి



రాష్ట్రంలో 80 లక్షల మంది దళిత క్రిస్టియన్లు ఉంటే , వారికి అన్యాయం జరిగితే చంద్రబాబు , జగన్ మౌనం వహించడం అన్యాయం దళిత క్రిస్టియన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయం కన్నా .. కోర్టుకి ఉత్సాహం కనిపించింది న్యాయం చేయాలి అనే తపన కన్నా .. పేరా 3 ని అప్లై చేయాలని ఉత్సాహం కనిపించింది ఈ తీర్పు చూస్తే కోర్టుకి భాద్యత లేదు అనిపించింది. చాలా తొందరపడి ఇచ్చిన తీర్పు కేవలం మిగతా 2లో

## రాజకీయ మార్పులు దిశగా కేరళ అడుగులు



- కేరళలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖా గుప్తా గారు ఎర్నాకులం జిల్లాలో పర్యటించారు.
- ఎన్నికల ప్రచారం, రాజకీయ వ్యూహాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఆమెతో సవివరంగా చర్చించడం జరిగింది.

కేరళలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖా గుప్తా గారు ఎర్నాకులం మిగతా 2లో

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలం, మార్చి 31సీమ కిరణం న్యూస్):** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ అధికారులు తెలిపారు . అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున (31.03.2026) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయన్నారు.

## శ్రీరాముడు భారతీయుల ఊపిరి

డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.

విజయనగరంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.





**ఆళ్లగడ్డ, మార్చి 31సీమ కిరణం న్యూస్):** శ్రీరాముడు భారతీయుల ఊపిరని, అనునిత్యం సర్వకాల సర్వావస్థలయందును శ్రీరాముడి స్మరణ లేకుండా జీవించలేరని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మండలం, విజయనగరం గ్రామంలోని శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. మొదటిరోజు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవనం వేణుగోపాల్ రెడ్డి, టి.శ్రీనివాస రెడ్డి, బి.సుబ్బారెడ్డి, ఎ. సుబ్బారెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, బి. శ్రీనివాసులు రెడ్డి, హార్మోనిష్టు నాగేంద్రమ్మ, భజన మండలి సభ్యులు రాజేశ్వరి, కృష్ణవేణి, కల్పన, శిరీష, ఈశ్వరమ్మ, వెంకటరత్నమ్మ, బి. కోటేశ్వరమ్మ, అనంతలక్ష్మి, శ్రావణి, మస్తానమ్మ, పుల్లమ్మ, ప్రసన్న, వెంకాయమ్మ, నవభారతి, బి. సరోజినీ, బజరంగదళ్ ప్రఖండ సంయోజక్ దాసరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో హెడ్ కానిస్టేబుల్ రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం

వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ సోమన్న



**ఆళ్లగడ్డ, మార్చి 31సీమ కిరణం న్యూస్):** ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కోకిల కోటేశ్వరరావు మంగళవారం రూ.15వేలు లంచం తీసుకుంటు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న విలేకరులతో మాట్లాడుతూ కమ్మరి రఘునాథ చారి, మరియు అతని సోదరుడిపై ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో 22/26 సెక్షన్ కింద రాయితో కొట్టారని హత్య కేసు నమోదయిందన్నారు. ఈ కేసుకు సంబంధించి హెడ్ కానిస్టేబుల్ కోటి తనకు డబ్బులు ఇవ్వకపోతే రిమాండ్ కి పంపుతామని బెదిరించడంతో బాధితుడు తమను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఈ కేసులో మొత్తం 35,000 బాధితులను డిమాండ్ చేయడం జరిగింది అన్నారు. అనుకున్నట్లు గతంలో రూ.20 వేలు డబ్బు చెల్లించిన అనంతరం బాధితుడు తమకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో తాము పథకం పన్నీ బాధితుడు కమ్మరి రఘునాథ చారి 15 వేల రూపాయలు కోటికి ఇస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. కోటిని అదుపులోకి తీసుకున్నామని ఇంకా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.

## ఏసీ, రిఫ్రిజిరేటర్,ఫ్యాన్లు, టీవీల ధరలు భారీగా పెరగనున్నాయా అసలు కారణం ఏంటి



మీరు ఎలక్ట్రానిక్స్ వస్తువులను కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీపై మరింత భారం పడే అవకాశం కనిపిస్తోంది. ఏసీ, రిఫ్రిజిరేటర్, ఫ్యాన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే ధరలు పెరగడానికి కారణం ఏంటో తెలుసుకుందాం.. మీరు ఎలక్ట్రానిక్స్ కొనాలని ఆలోచిస్తుంటే ఈ విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. రాగి ధరల నిరంతర పెరుగుదల ప్రభావం ఇప్పుడు మార్కెట్లో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ రంగాలలో ధరలు ప్రతి వారం మారుతూ ఉంటాయి. ఇది వ్యాపారుల ఉద్రిక్తతను పెంచింది. జనవరిలో రిఫ్రిజిరేటర్లు సహా అనేక ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగాయని చెబుతున్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో రాగితో తయారు చేసిన ప్రతిదాని ధరలు దాదాపు 10 శాతం పెరుగుతాయని తెలుస్తోంది. దీని అర్థం పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు సంస్కరణల ప్రయోజనాన్ని పొందలేరు. ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లు వంటి అనేక గృహోపకరణాలను ఉపయోగిస్తారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను ప్రవేశపెట్టింది. దీని కారణంగా కార్ల నుండి ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్ల వరకు అనేక ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గాయి. కానీ ఇప్పుడు ఈ ఉపశమనం పొందడం కష్టమవుతుందని ఎలక్ట్రానిక్స్ డీలర్లు భావిస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన









క్లిష్ట పరిస్థితుల్లోనూ అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రజలకు తెలియాలి

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం

జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు

**కర్నూలు, మార్చి 31సీమ కిరణం న్యూస్):** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టీడీపీ పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ మార్చి 31 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఏ విధంగా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందో ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉందని,వెంటి లేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారం తో చంద్రబాబు చక్కదిద్దుతున్నారని మంత్రి తెలిపారు. అధికారం మారితే అభివృద్ధి కోసం మారాలి కానీ విధ్వంసం వైపు మారకూడదని మంత్రి తెలిపారు. విభజన సమయంలో 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, కేవలం 46 శాతం మాత్రమే వనరులు దక్కాయని, నిత్యం ప్రకృతి విపత్తులు, తుఫానుల తో అల్లాడే రాష్ట్రాన్ని చంద్రబాబు మెరుగైన పాలనతో గాడి లో పెట్టారని తెలిపారు.రాష్ట్ర విభజన కంటే 2019-24 లో ఎక్కువ నష్టం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ లు కడుతూ, క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్లను అందించడం జరుగుతోందన్నారు. పెన్షన్ల కోసం 2026-27 లో రూ. 33,485 కోట్లు, దీపం 2 పథకం కోసం రూ.2601 కోట్ల, స్త్రీ శక్తి కోసం రూ.1420 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9668 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కోసం రూ. 6600 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆర్థిక సంక్షోభం ని అవకాశంగా తీసుకొని ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారన్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16300 టీచర్లను భర్తీ చేయడం జరిగిందన్నారు.. గత ఐదేళ్ల పాలనలో ఒకటి టీచర్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు 2005 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 4,5 లక్షల మందికి ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే, అందరికీ ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామన్నారు.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ లను అందించడం జరుగుతోందన్నారు.. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి 20,000 చొప్పున అందిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లకు సేవలో భాగంగా 15000 అందిస్తున్నామన్నారు. అలాగే మత్స్యకారులకు కూడా సాయం చేయడం జరుగుతోందన్నారు. ఉగాదికి జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశామన్నారు. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నామన్నారు. గత 5 ఏళ్ల పాలన లో విద్యార్థులను మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేది కాదన్నారు. నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి ని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నామన్నారు. అమరావతి ద్వారా వచ్చే ఆదాయాన్ని 175 నియోజకవర్గాలకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పోలవరాన్ని ప్రశ్నార్థకం చేసిన పరిస్థితి నుంచి 2027 కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దుతున్నామన్నారు.. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. రాష్ట్రం వదిలి పారిపోయిన పారిశ్రామిక వేత్త లను, పరిశ్రమలను తిరిగి తీసుకొస్తున్నామన్నారు. రైతులు నష్టపోకుండా పంటలను కొనుగోలు చేసి ఆదుకుంటున్నామన్నారు. కర్నూలు జిల్లా లో 52 శాఖలకు రూ. 2833, 48. 61 లక్షలతో ఈ ఏడాది బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. రూరల్ డెవలప్మెంట్, వైద్య విద్య, పాఠశాల విద్య, పంచాయతీరాజ్, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లకు ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు.. ఇది కాక జిల్లాలో సూపర్ సిక్స్ పథకాల అమలుకు 2394,24.63 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. రిలయన్స్, సిగాచి, విరూపాక్షి బల్క్ డ్రగ్, అగస్త్య సోలార్ తదితర పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు..కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పై మాస్టర్ ప్లాన్ తయారు చేయమని చంద్రబాబు ఆదేశించారు. త్వరలోనే కర్నూలు పశ్చిమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. తుంగభద్ర డ్యామ్ కు 33 గేట్లకు గానూ, 19 గేట్లు కొత్తవి ఏర్పాటు చేశాం. మిగిలిన గేట్లను మే చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉందని నిపుణులు చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి, ప్లంజ్ పూల్ మరమ్మతులు చేపట్టామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం మొన్ననే రూ. 59 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు.. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కోసం ఒక సంవత్సరంలో రూ.3860 కోట్లు ఖర్చు పెట్టామని, గత ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, తట్టెడు మట్టి కూడా తీయలేదని, మోటార్లకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం కరెంటు కోతలు లేవని, ప్రతి రంగంలో ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు తెచ్చారని మంత్రి తెలిపారు.. బడ్జెట్ ఔట్రీచ్ గురించి ప్రజలకు తెలియాలని, ప్రతి గ్రామం, మండలం, మున్సిపాలిటీ జిల్లాలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియచేయాలని మంత్రి సూచించారు.

# టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఎస్పేట టిడిపి నేతలు





**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, మార్చ్ 31, (సీమకిరణం న్యూస్) :** ఆత్మకూరు నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు,కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు కి జన్మదిన శుభాకాంక్షలను ఏ ఎస్ పేట మండల టిడిపి నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని తాళ్లూరి గిరినాయుడు నివాసం కి వెళ్లి శాలువాలు కప్పి బొకే ను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, పెద్దబి పురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి, కుప్పురుపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు సురేష్ నాయుడు, పైడి శ్రీనివాసులు నాయుడు, మండలంలోని పలువురు టిడిపి నాయకులు కలసి తాళ్లూరి గిరినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారి పునర్విక వైద్య సహాయానికి 1,15,906 అందజేత




**డోన్ టౌన్, మార్చి 31,(సీమ కిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్విక ఎస్ఎంఎస్ వ్యాధితో బాధపడుతూ చికిత్స కు సుమారు 16 కోట్లు అవసరం అని సహాయం అందించండి అని కోరగా స్పందించిన సేవా సైనికులు బుగ్గలో, స్కూల్ లలో సేవా సమితి వాట్సాప్ గ్రూప్ దాతల సహాయంతో 1,15,906 రూపాయలను డోన్ యస్.ఐ శరత్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నగదు ను పాప బాబాయ్ గణేష్ చేతికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా,తాహేర్ బాషా,రమణ మాస్టర్, సుధాకర్, బాబా,దాదా హుసేన్, షబ్బీర్, ఆటో మధు, చిన్న మధు, రమణ లు పాల్గొన్నారు. చిన్నారి పునర్విక వైద్యసహాయానికి సహాయం అందించిన దాత దేవుళ్ళకు పేరు పేరునా సేవా సైనికులు పాదాభివందనాలు తెలిపారు.

## నక్కవాగులపల్లి లోఅంగన్వాడి భవనాన్ని ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, మార్చి 31,(సీమ కిరణం న్యూస్):** మండలంలోని నక్కవాగులపల్లి గ్రామంలో నిర్మితమైన నూతన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ఈరోజు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రాథమిక విద్య అందించేందుకు అంగన్వాడీ కేంద్రం ఎంతో ఉపయుక్తమవుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు కాదని, పిల్లల భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడం కూడా అభివృద్ధికి ముఖ్య సూచిక అని పేర్కొన్న ఎమ్మెల్యే , నక్కవాగులపల్లి గ్రామంలోని ప్రతి చిన్నారికి ఉన్నత స్థాయి సేవలు అందేలా అవసరమైన అన్ని సదుపాయాలను అందిస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో, అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అమెరికాకు చుక్కలు చూపిస్తున్న ఇరాన్.. 3 వారాల్లోనే 26,000 కోట్ల నష్టం.. యుద్ధ సెగతో వణికిపోతున్న అగ్రరాజ్యం!



ఇరాన్‌తో సాగుతున్న పోరులో అమెరికా రక్షణ వ్యవస్థకు భారీ గండి పడింది. అత్యంత ఖరీదైన ఫీ-15జు జెట్స్ నుండి అడ్వాన్స్‌డ్ రాడార్ సిస్టమ్స్ వరకు అన్నీ దెబ్బతిన్నాయి. ఈ నష్టాల నుండి కోలుకోవడానికి పెంటగాన్ ఏకంగా 200 బిలియన్ డాలర్ల అదనపు బడ్జెట్ కోరుతోంది. పూర్తి వివరాలు ఈ ఆర్టికల్‌లో చూడండి! ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు అగ్రరాజ్యం అమెరికాకు కోలుకోలేని ఆర్థిక, వ్యూహాత్మక దెబ్బ తీస్తున్నాయి. ఇరాన్‌తో సాగుతున్న ఈ ఘర్షణల వల్ల కేవలం మూడు వారాల వ్యవధిలోనే అమెరికా సైన్యం సుమారు 1.4 బిలియన్ డాలర్ల నుండి 2.9 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. అంటే భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.12,600 కోట్ల నుండి రూ.26,100 కోట్ల మధ్య ఉంటుందని అంచనా.

### పెంటగాన్ అదనపు బడ్జెట్ డిమాండ్:

పెరుగుతున్న నష్టాలను భర్తీ చేసేందుకు, యుద్ధ సన్నద్ధతను కొనసాగించేందుకు పెంటగాన్ ఇప్పుడు వైట్ హౌస్ ముందు 200 బిలియన్ డాలర్ల భారీ అదనపు బడ్జెట్ ప్రతిపాదనను ఉంచేందుకు సిద్ధమవుతోంది. యుద్ధం ఇంకా పూర్తి స్థాయిలో మొదలుకాకముందే ఇంతటి భారీ వ్యయం కావడం అమెరికాను ఆందోళనకు గురిచేస్తోంది.

### కూలిపోతున్న ఖరీదైన యుద్ధ విమానాలు:

ఈ ఘర్షణల్లో అమెరికా తన అత్యంత ఖరీదైన ఫైటర్ జెట్‌లను కోల్పోయింది:

ఫీ-15జు స్ట్రైక్ ఈగిల్: కువైట్‌కు చెందిన విమానం పొరపాటున జరిపిన దాడిలో మూడు ఫీ-15జు విమానాలు కూలిపోయాయి. ఒక్కో విమానం ధర సుమారు 100 మిలియన్ డాలర్లు (రూ. 900 కోట్లు). ఫీ-35ూా లైట్నింగ్ I: అధునాతన సాంకేతికత కలిగిన ఈ విమానం అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. దీనిని తామే కూల్చేశామని ఇరాన్ క్లెయిమ్ చేస్తోంది. దీని విలువ సుమారు 82.5 మిలియన్ డాలర్లు. డ్రోన్ వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ: అమెరికా నిఘా, దాడి వ్యవస్థలో కీలకమైన హీు-9 రీపర్ డ్రోన్లు ఒక డజనుకు పైగా ధ్వంసమయ్యాయి. ఒక్కో రీపర్ డ్రోన్ ధర కనీసం 16 మిలియన్ డాలర్లు కాగా, అడ్వాన్స్‌డ్ వెర్షన్ల ధర 30 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. ఇరాన్ మిసైల్ దాడులు వీటిని లక్ష్యంగా చేసుకున్నాయి. నేలకూలిన 'ఆకాశ ఇంధన ట్యాంకర్లు: గాలిలో యుద్ధ విమానాలకు ఇంధనం నింపే ఖజ-135 స్ట్రాటోట్యాంకర్లు కూడా ఈ యుద్ధంలో దెబ్బతిన్నాయి. ఇరాక్ ఆకాశంలో జరిగిన ప్రమాదంలో ఒక ట్యాంకర్ కూలిపోయి ఆరుగురు సైనికులు మరణించారు. సౌదీ అరేబియాలోని ఎయిర్ బేస్ మీద జరిగిన దాడిలో మరో ఐదు విమానాలు దెబ్బతిన్నాయి. వీటి స్థానంలో కొత్తగా కొనే ఒక్కో ఖజ-46 పెగాసస్ విమానం ధర దాదాపు 165 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,485 కోట్లు). ఖరీదైన రాడార్, డిఫెన్స్ సిస్టమ్స్: అమెరికా రక్షణ కవచం లాంటి వ్యవస్థలు కూడా ఇరాన్ దాడుల నుంచి తప్పించుకోలేకపోయాయి. జోర్డాన్‌లో ఉన్న ూాచీ/ఫ్‌-2 రాడార్ దెబ్బతింది. దీని విలువ 300 మిలియన్ డాలర్ల పైమాటే. కతర్ రాడార్: కతర్‌లోని అల్-ఉదీద్ ఎయిర్ బేస్‌లో సుమారు 1 బిలియన్ డాలర్ల (రూ. 9,000 కోట్లు) విలువైన అత్యంత అధునాతన రాడార్ వ్యవస్థ దెబ్బతిన్నట్లు సమాచారం. నౌకాదళానికీ తప్పని కష్టాలు: మిస్సైల్ దాడులే కాకుండా ఆపరేషనల్ లోపాల వల్ల కూడా అమెరికా నష్టపోతోంది. మార్చి 12న అమెరికా గర్వకారణమైన ఖూూ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ అనే విమాన వాహక నౌకలో అగ్నిప్రమాదం జరిగింది. ప్రస్తుతం దీనికి గ్రీస్‌లో మరమ్మతులు జరుగుతున్నాయి. నేరుగా భూతలంపై యుద్ధం ప్రారంభం కాకముందే కేవలం మూడు వారాల్లోనే అమెరికా ఇంతటి భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూడటం గమనార్హం. యుద్ధం గనుక ముదిరితే అగ్రరాజ్యానికి ఈ నష్టం ఊహించని రీతిలో పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు.

## ఉన్న ఊరిలోనే ప్రతీ నెలా రూ. 2 లక్షల వరకు సంపాదన.. ఎలాగో మీరూ చూడండి.!





తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఇచ్చే ఆర్గానిక్ లైవ్‌స్టాక్ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకోండి. పల్లెటూరి నాటుకోళ్లు, మేకల పెంపకం ద్వారా పట్టణాల్లో ఎలా ఆదాయం సంపాదించవచ్చో చూసేద్దాం. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి తెలుసుకుందామా మరి. ఉద్యోగం చేసి విసిగిపోయిన చాలామంది ప్రస్తుతం సొంతంగా వ్యాపారం చేయాలని అనుకుంటారు. సరిగ్గా అలాంటివారి కోసమే ఈ బిజినెస్ ఐడియా. ఉన్న ఊరిలోనే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సంపాదించవచ్చు. వివరాల్లోకి వెళ్తే.! నేటికాలంలో స్వచ్ఛమైన, ఆర్గానిక్ ఆహారానికి గిరాకీ విపరీతంగా పెరుగుతోంది. గ్రామాల్లో సహజ సిద్ధంగా పెరిగే నాటుకోళు ్ల, గొర్రెలు, మేకల పెంపకాన్ని ఒక బిజినెస్ మోడల్‌గా మార్చడమే ఈ ఐడియా. పట్టణాల్లో పెట్టుబడి పెట్టడానికి డబ్బు ఉండి, సరైన అవకాశం కోసం చూసేవారు.. గ్రామాల్లోని రైతులతో కలిసి ఈ వ్యాపారం ప్రారంభించవచ్చు. రైతులకు పెట్టుబడి ఇచ్చి, గొర్రె పిల్లలు లేదా నాటుకోళ్లను కొనిచ్చి పెంచమని అప్పగించడం ద్వారా ఇద్దరికీ లాభం చేకూరుతుంది.

### ఈ వ్యాపారంలో పశువుల ఆరోగ్యం అత్యంత కీలకం..

పశువులు లేదా కోళ్లను ఒకే చోట కట్టివేయకుండా, సహజ సిద్ధమైన గడ్డి, పురుగులు తినేలా ఖాళీ ప్రదేశంలో పెంచాలి. సకాలంలో వ్యాక్సిన్లు వేయించడం, వెటర్నరీ నిపుణుల సలహాలు తీసుకోవడం ద్వారా వ్యాధుల బారి నుంచి కాపాడుకోవచ్చు. దూరంగా ఉండి పర్యవేక్షించేవారు ఆటోమేషన్ టూల్స్ లేదా కెమెరాల ద్వారా మానిటర్ చేయవచ్చు.

### సీజనల్ డిమాండ్

అక్టోబర్ నుంచి మే నెల వరకు దసరా, దీపావళి, సంక్రాంతి లాంటి పండుగలతో పాటు పెళ్లిళ్ల సీజన్ ఉంటుంది. ఈ సమయంలో మాంసానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ముందే ప్లాన్ చేసుకుని ఈ సమయానికి స్టాక్ సిద్ధం చేస్తే భారీ లాభాలు గ్యారెంటీ.

### మార్కెటింగ్, విక్రయాలు..

గేటెడ్ కమ్యూనిటీలు: విల్లాలు, అపార్ట్‌మెంట్లలో నేరుగా సప్లై చేయవచ్చు.
స్పెషలైజ్డ్ స్టోర్స్: కేవలం నాటుకోళ్ల మాంసం మాత్రమే దొరికే రిటైల్ అవుట్‌లెట్స్ ప్రారంభించవచ్చు.
డిజిటల్ ప్లాట్‌ఫారమ్: వాట్సాప్ గ్రూపులు లేదా చిన్న యాప్ ద్వారా ఆర్డర్లు తీసుకుని నేరుగా కస్టమర్లకు డెలివరీ చేయవచ్చు.


## ఆధార్ ఇంట్లో మర్చిపోయారా..? అర నిమిషంలోనే వాట్సప్‌లో పొందవచ్చు.. నెంబర్ ఇదే..






వాట్సప్ ద్వారా అర నిమిషంలోనే ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. సెకన్లలోనే ఆధార్ సాఫ్ట్ కాపీ మీ వాట్సప్‌కు పీడీఎఫ్ ఫార్మట్‌లో వచ్చేస్తుంది. ఇందుకోసం కేంద్రం ఒక వాట్సప్ నెంబర్ తీసుకొచ్చింది. దీని గురించి చాలామందికి తెలియక ఉపయోగించుకోలేకపోతున్నారు. ఎలా అంటే..

ప్రస్తుత పరిస్థితుల్లో ఆధార్ కార్డు అనేది ప్రతీ పనికి అత్యవసర డాక్యుమెంట్‌గా మారిపోయింది. దీంతో ఎప్పుడూ దీనిని వెంట పెట్టుకోవాల్సి వస్తుంది. ఫిజికల్ డాక్యుమెంట్‌ను వ్యాలెట్‌లో ఉంచుకోవడమో లేదా సాఫ్ట్ కాపీని ఫోన్‌లో ఉంచుకోవడం అనేది చాలా ముఖ్యం. ఒకవేళ మీరు ఇంట్లో ఆధార్ మర్చిపోయినా లేదా



ఫోన్‌లో అందుబాటులో లేకపోయినా సింపుల్‌గా వాట్సప్ ద్వారా సెకన్లలోనే పొందవచ్చు.

**1 / 5**

వాట్సర్ ద్వారా ఆధార్ కార్డును డౌన్ లోడ్ చేసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. మై గోవ్ హెల్ప్ డెస్క్ ద్వారా ఈ సదుపాయం ఉంది. ఇందుకోసం ఒక వాట్సప్ నెంబర్‌ను ప్రవేశపెట్టారు. 9013151515 నెంబర్‌కు వాట్సప్‌లో హాయ్ అనే మెస్సేజ్ చేయడం ద్వారా సులువుగా ఆధార్ పొందవచ్చు. పీడీఎఫ్ ఫైల్‌లో ఆధార్ పొందవచ్చు.

**2 / 5**

కానీ వాట్సప్ ద్వారా ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవాలంటే ఖచ్చితంగా మీ మొబైల్ నెంబర్ ఆధార్‌కు లింక్ అయి ఉండాలి. ఇక డిజిలాకర్‌లోకి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా మీరు అర నిమిషంలోనే ఆధార్ వాట్సప్ ద్వారా పొందవచ్చు. ఈ ప్రాసెస్ ద్వారా మీరు ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

**3 / 5**

91-9013151515 నెంబర్‌కు వాట్సప్‌లో హాయ్ లేదా






నమస్తే అని మెస్సేజ్ చేయండి. డిజిలాకర్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. మీ 12 అంకెల ఆధార్ నెంబర్ నమోదు చేయండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేయండి. మీ డిజిలాకర్‌లో ఆధార్‌ను సెలక్ట్ చేసుకోండి. ఆ తర్వాత మీ ఆధార్ పీడీఎఫ్ ఫార్మట్లో వాట్సప్‌కు అందుతుంది.

**4 / 5**

మీ మొబైల్ నెంబర్ యాక్టివ్‌గా ఉండాలి. ఆధార్ డిజిలాకర్‌తో లింక్ అయి ఉండాలి. మీ ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలి. ఈ మూడు ఉంటేనే వాట్సప్‌లో ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

## షాకింగ్ న్యూస్.. భారీగా పెరగనున్న స్మార్ట్‌ఫోన్, టీవీ, వాషింగ్ మెషిన్ల ధరలు.. ఎంతంటే..?



మధ్యతరగతి ప్రజలకు షాకింగ్ న్యూస్. త్వరలో స్మార్ట్ ఫోన్లతో పాటు ఏసీలు, టీవీలు, వాషింగ్ మెషిన్ల ధరలు భారీగా పెరగనున్నాయి. వచ్చే నెలలోనే భారీగా పెరుగుతాయని తెలుస్తోంది. అసలే ఎండాకాలం కావడంతో ఇంట్లో ఏసీ, రిఫ్రిజిరేటర్లు వంటివి తీసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

సామాన్య, మధ్యతరగతి ప్రజలకు పిడుగులాంటి వార్త. స్మార్ట్‌ఫోన్, టీవీ, ఏసీల ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత ఏడాదిలో కేంద్రం జీఎస్టీ రేట్లను తగ్గించడంతో వీటి ధరలు దిగొచ్చి సామాన్యులకు ఊరట కలిగించాయి. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పాటు దేశంలోనే తయారుచేయడం, టెక్నాలజీ పెరగడం వల్ల ధరలు తగ్గాయి. ఇక కేంద్రం ఎలక్ట్రానిక్ వస్తువులపై దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల కూడా ధరలు తగ్గుతూ వచ్చాయని చెప్పవచ్చు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది

**1 / 5**

అయితే స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మెషిన్ల ఏసీల తయారీకి అవసరమయ్యే ముడి సరుకు ధరలు గత కొద్ది నెలలుగా పెరుగుతున్నాయి. ఇక వాటిల్లో వాడే చిప్‌లకు కొరత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల కంపెనీలు ధరలను పెంచేస్తున్నాయి. వచ్చే నెల





నుంచి ధరలను మరింత పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఖర్చులు పెరుగుతుండటం వల్ల ధరలను నియంత్రించలేకపోతున్నామని, తమ చేతుల్లో ఏమీ లేదని కంపెనీలు తేల్చేస్తున్నాయి.

**2 / 5**

ఎంట్రీ లెవల్ టీవీ, స్మార్ట్ ఫోన్ల ధరలతో పాటు వాషింగ్ మెషిన్లు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు 8 నెలల క్రిందట ఉన్న గరిష్ట స్థాయి ధరలకు మళ్లీ చేరుకోనున్నాయి. ధరలు రికార్డ్ స్థాయికి త్వరలో చేరుకోనున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వేసవి సీజన్ కావడంతో ఏసీ, రిఫ్రిజిరేటర్లు సేల్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో సేల్స్ పెంచకపోతే ఎంట్రీ లెవల్ సెగ్మెంట్ డిమాండ్ మరింత బలహీనపడవచ్చు.

**3 / 5**

ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్ ధరలు గత ఏడాది దీపావళి సమయంలో రూ.10 వేల వరకు ఉండగా.. ఇప్పుడు రూ.14






వేలకు చేరుకోనున్నాయి. ఇక వచ్చే ఏడాది నాటికి రూ.18 వేలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. రాబోయే మూడు నెలల్లో కొన్ని బ్రాండ్ల బేసిక్ ఫోన్ ధరలు రూ.20 వేలకు చేరుకోవచ్చని చెబుతున్నారు. ఇక 32 అంగుళాల స్మార్ట్ టీవీ ధరలు గత ఏడాది రూ.6500గా ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.8500కి చేరుకున్నాయి. మే లోపు రూ.10 వేలకు చేరుకోవచ్చంటున్నారు.

**4 / 5**

ఇక 1.5 టన్నుల 3 స్టార్ ఏసీల ధరలు గత ఏడాది రూ.32 వేలుగా ఉండగా.. ఇటీవల రూ.34 వేలకు చేరుకున్నాయి. ఇక ఏప్రిల్‌లో రూ.40 వేల వరకు చేరుకోవచ్చని అంటున్నారు. ఇదే జరిగితే సమాన్య, మధ్యతరగతి ప్రజలకు షాకింగ్‌గా చెప్పవచ్చు. దీని వల్ల సేల్స్ పడిపోనున్నాయి.

## ప్రజలకు గుడ్‌న్యూస్.. ఇక రేషన్ షాపు, పెట్రోల్ పంపుల్లో కిరోసిన్.. కేంద్రం కీలక నిర్ణయం






ఖవతీశీంవఅవ: ఇంధన రిటైల్ నెట్‌వర్క్ ద్వారా వేగవంతమైన పంపిణీని నిర్ధారించడానికి, ఈ నిర్ణయం గతంలో దశలవారీగా నిలిపివేసిన ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా కిరోసిన్ సరఫరాను తాత్కాలికంగా పునఃప్రారంభిస్తుంది. ఈ కాలంలో పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పిఇఎస్ఒ) జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలు.. ఖవతీశీంవఅవ: పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలకు అంతరాయం కలిగించి, అనేక దేశాల్లో ఇంధన కొరతకు కారణమైంది. భారతదేశం కూడా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో గృహాలకు కిరోసిన్ సరఫరాను సులభతరం చేయడానికి ప్రభుత్వం పెట్రోలియం భద్రత, లైసెన్సింగ్ నిబంధనలను తాత్కాలికంగా సడలించింది. దుర్వినియోగాన్ని నివారించడానికి కిరోసిన్‌ను వంట, దీపాలు వెలిగించడం వంటి గృహ వినియోగానికి మాత్రమే సరఫరా చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మార్పుల ప్రకారం, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలచే నిర్వహించే ఎంపిక చేసిన పెట్రోల్ పంపులకు కిరోసిన్‌ను నిల్వ చేయడానికి, పంపిణీ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఎంపిక చేసిన పెట్రోల్ పంపులు 5,000 లీటర్ల వరకు కిరోసిన్‌ను నిల్వ చేయగలవు. ప్రతి జిల్లాలో గరిష్టంగా రెండు పెట్రోల్ పంపులను కిరోసిన్ అమ్మకానికి అందుబాటులో ఉండేలా నిర్దేశిస్తారు. సరఫరా గొలుసును వేగవంతం చేయడానికి, చివరికి పంపిణీని నిర్ధారించడానికి, కిరోసిన్ నిల్వ, రవాణా, పంపిణీలో పాలుపంచుకునే డీలర్లు, వాహనాలకు పెట్రోలియం నియమాలు, 2002లోని కొన్ని లైసెన్సింగ్ నిబంధనల నుండి మినహాయింపు ఇచ్చినట్లు కూడా ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇప్పటికే ఉన్న ఇంధన రిటైల్ నెట్‌వర్క్ ద్వారా వేగవంతమైన పంపిణీని నిర్ధారించడానికి, ఈ నిర్ణయం గతంలో దశలవారీగా నిలిపివేసిన ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా కిరోసిన్ సరఫరాను తాత్కాలికంగా పునఃప్రారంభిస్తుంది. ఈ కాలంలో పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పిఇఎస్ఒ) జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలు, కార్యాచరణ నియమావళి అమలులో ఉంటాయి.



### భారతదేశంలో కిరోసిన్‌ను నిషేధించారా?

భారతదేశంలో కిరోసిన్ అమ్మకాలను దేశవ్యాప్తంగా పూర్తిగా నిషేధించలేదని, కానీ దశలవారీగా తొలగించారని గమనించాలి. కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఉజ్వల యోజన, సౌభాగ్య యోజనల ద్వారా ఎల్‌పిజి, విద్యుత్ కనెక్షన్‌లను ప్రోత్సహించడం ప్రారంభించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్/రేషన్ షాపులు) ద్వారా రాయితీ కిరోసిన్ అమ్మకాలను కూడా క్రమంగా దశలవారీగా తొలగించారు. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్ 2018-2020 మధ్య ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కింద కిరోసిన్ అమ్మకాలను నిలిపివేసి, తమను తాము కిరోసిన్ రహిత రాష్ట్రాలుగా ప్రకటించుకున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా సబ్సిడీ కిరోసిన్ అమ్మకాలను నిలిపివేయడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం కాలుష్యాన్ని తగ్గించడం, పెట్రోల్, డీజిల్‌లో కల్తీని నివారించడం, సబ్సిడీల భారాన్ని తగ్గించడం. 2020 నాటికి చాలా ప్రాంతాలలో పంపిణీ వ్యవస్థ దాదాపుగా కుప్పకూలిపోయింది. ఎల్‌పిజి, విద్యుత్ లభ్యత పరిమితంగా ఉన్న రాష్ట్రాలలో పరిమిత కిరోసిన్ సరఫరా కొనసాగింది. సబ్సిడీలు ముగియడంతో బహిరంగ మార్కెట్లో దాని ధర పెరిగింది. ఎల్‌పిజి కనెక్షన్లు, గ్యాస్ సిలిండర్లు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో కిరోసిన్ వినియోగం తగ్గింది. క్రమంగా కిరోసిన్ మార్కెట్ నుండి కనుమరుగైంది. దీంతో ప్రభుత్వం దానిని పూర్తిగా నిషేధించలేకపోయింది.

### బాత్రూంలో ఉప్పు పెడితే డబ్బులే డబ్బులు.. వాస్తు శాస్త్ర రహస్యాలివే..!

భారతదేశంలో ఎల్పీజీ సంక్షోభం ఎందుకు ఉంది?

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణే భారతదేశంలోని ఎల్‌పిజి సంక్షోభానికి కారణం. ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాలే కారణమని ఆరోపిస్తూ, అమెరికా, ఇజ్రాయెల్ 2026 ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడి చేశాయి. అమెరికా, దాని మిత్రదేశాలపై ఒత్తిడి పెంచడానికి ఇరాన్ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించింది. ఇది ప్రపంచంలోని ప్రధాన సముద్ర మార్గాలలో ఒకటి. దీని ద్వారా ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలలో సుమారు 20 శాతం వెళుతుంది. హోర్ముజ్ దిగ్బంధనం ప్రపంచ ఇంధన సరఫరాలను ప్రభావితం చేసింది. భారతదేశం తన ఎల్‌పిజి అవసరాలలో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. ఈ గ్యాస్‌లో సుమారు 50 శాతం గల్ఫ్ దేశాల నుండి వస్తుంది. అందువల్ల, సరఫరా గొలుసులో ఏ అంతరాయం ఏర్పడినా అది దేశీయ మార్కెట్‌పై నేరుగా ప్రభావం చూపుతుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com